www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 29 | ఏప్రిల్ | 2026
పేజీలు : 8

## మేడేను జయప్రదం చేయండి




-ఖమ్మంలో ప్రదర్శన -సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

2లో..

### ఫుడ్ పార్క్ అభివృద్ధి పేరుతో..

# అక్రమ మట్టి దందా..!



- -సీతారామ కాలువ నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న మాఫియా
- -20 టిప్పర్లు, 200 ట్రిప్పులు
- -ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- -దుమ్ముతో నిండి పోయిన గ్రామాలు
- -గత పది రోజులుగా జరుగుతున్నా పట్టించుకోని యంత్రాంగం



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ప్రాజెక్టు మట్టిని కొల్లగొడుతుంది మట్టి మాఫియా. సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ సమీపంలోని ఫుడ్ పార్క్ అభివృద్ధి పేరుతో సీతారామ ప్రాజెక్ట్ కాలువ నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న దందాపై ప్రజలు,

మిగతా 2లో..

### ప్రతీ గింజనూ

# కొనుగోలు చేయాలి

- - రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
- - గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రైతు సంక్షేమం ముఖ్యం
- - ఎంఎల్ఎ కూనంనేని




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలని, అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. జిల్లాలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వ్యవసాయాధారిత ప్రాంతమైన మన జిల్లాలో మొక్కజొన్న

మిగతా 2లో..

## నగర ప్రజలకు మెరుగైన వసతులు

రూ. 2.20 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగర ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని 18వ డివిజన్ శ్రీరాంహిల్స్ ప్రాంతంలో రూ. 2.20 కోట్లతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ. 1కోటి, యుడిఎఫ్ నిధులు రూ. 1.20 కోట్లతో పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, ఇతర సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు మంజూరు చేయనున్నట్లు

మిగతా 2లో..



- - నిబంధనలకు నీళ్లు
- - విచ్చల విడిగా విద్యుత్ దుర్వినియోగం
- - వ్యవసాయ మోటార్లతో నీళ్లు
- - అడవి నుండి కలప తరలింపు
- - అధికారులకు ముడుపులు ?

# ఇటుక బట్టీల దందా..!



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కంచే చేను మోసిన చందంగా, ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ నిబంధనతో పాలన చేయాల్సిన అధికారులు అక్రమార్కులకు వత్తాసు పలికితే ప్రభుత్వ ఖజానాకు గండి పడక ఏమవుతుంది మరి. అచ్చూ ఇదే తంతు సాగుతోంది జిల్లాలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా ఇటుక బడ్డీలు వెలిశాయి. ఇటుక బడ్డీల వ్యాపారులు లక్షలు కూడబెట్టుకునేందుకు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. ఇటుక తయారీ చేసేందుకు మట్టి కావాల్సి ఉండటంతో అటవీ భూముల్లో పెద్దపెద్ద గోతులు తీయడంతో పాటు మట్టిగుట్టలను సైతం నాశనం చేస్తున్నారు. అంతే కాకుండా జలసిరులతో కళకళ్లాడాల్సిన చెరువులు గుంతల మయంగా మారుతున్నాయి.

మిగతా 2లో..

# ఫుడ్ పార్క్ అభివృద్ధి పేరుతో అక్రమ మట్టి దందా..!

(మొదటిపేజీ తరువాయి)
ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రాజెక్టుకే గండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ కాలువ మట్టి సుమారు 14 నుంచి 20 టిప్పర్లతో రోజుకు 200 ట్రిప్పుల చొప్పున ఫుడ్ పార్క్‌కు తరలిస్తున్నారు. పది రోజులుగా రాత్రింబవళ్లు ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### నిబంధనలకు పాతర...
పట్టణాల్లో ఇంటి నిర్మాణానికి ఒక్క ట్రిప్పు మట్టి తరలిస్తేనే వాహనాలు సీజ్ చేసి కేసులు పెట్టే అధికారులు, ప్రాజెక్ట్ మట్టిని వందల ట్రిప్పులు తరలిస్తున్నా చోద్యం చూడటం ఏమిటని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఫుడ్ పార్క్‌కు మట్టి సరఫరా చేసేందుకు మైనింగ్ శాఖ అనుమతులు తప్పనిసరి. రాయల్టీ చెల్లించి, అనుమతి పొందిన క్వారీల నుంచే మట్టి తేవాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

### దుమ్ములో గ్రామాలు...
టిప్పర్లు అడ్డగోలుగా గ్రామాల మీదుగా తిరగడంతో దుమ్ము, ధూళి ఇళ్లను, పంటలను కమ్మేస్తున్నాయని బుగ్గపాడు వాసులు వాపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. అధికార పార్టీ పేరు చెప్పుకుని ఈ దందా సాగిస్తున్నారంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నా చర్యలు శూన్యం. ప్రభుత్వానికి గండి అక్రమ మట్టి తరలింపుతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టును ఫుడ్ పార్క్ మట్టి కోసం నాశనం చేయడం దారుణమని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అక్రమ మట్టి దందాపై తక్షణ విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఇటుక బట్టీల దందా..!

(మొదటిపేజీ తరువాయి)
ఇటుకబట్టీల్లో ఇటుకను కాల్చేందుకు వరి పొట్టుతో పాటు బలమైన కర్రలు కావాల్సి ఉంది. ఇందు కోసం అడవుల్లోని చెట్లను నరికి బట్టీల్లో ఇటుకను కాల్చేందుకు వాడుతున్నట్లు తెలుస్తోంది. ఈ రకమైన తంతుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

### అక్రమ బట్టీలే అధికం...
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతం. ఇక్కడ అక్రమ ఇటుక బట్టీలు పెద్ద ఎత్తున వెలిశాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. ప్రధానంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో సుమారు 25కి పైగా ఇక్రమ ఇటుక బట్టీలు ఉన్నట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున భవనాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్లకు ఇటుక సరఫరా ఇక్కడి నుండే అవుతోంది.

### అనుమతులు లేకుండానే...
ఇటుక బట్టీ ఏర్పాటు చేసిన ప్రాంతం నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఇష్టాను సారంగా మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. మట్టి తరలింపులు రెవెన్యూ, మైనింగ్ అనుమతులు ఉండాల్సి ఉండగా అక్రమ వ్యాపారులు నిబంధనలకు నీళ్లు వదిలారు. ఇంతా జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వేసవి కాలంలో చెరువుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో యంత్రాలు ఉపయోగించి చెరువుల్లో ఉన్న మట్టిని ఇటుకబడ్డీలకు తరలిస్తున్నారు.

### నిబంధనలకు ఉల్లంఘన...
ఇటుక తయారు కావాలంటే మట్టితో పాటు నీళ్లు, అడవిలో పుల్ల కావాల్సి ఉంటంది. అయితే ఇక్కడ ఇటక బట్టీల యజమానులు మట్టి అక్రమంగా తరలిస్తుండగా ఆ మట్టిని తడిపి ముద్ద చేసేందుకు నీళ్ల అవసరం ఉండటంతో వ్యవసాయ బోర్లను కూడా ఇందు కోసం వాడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో విద్యుత్ దుర్వినియోగం జరుగుతోంది. మరో ప్రక్క మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. దీనితో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది. మరో ప్రక్క అడవి నుంచి కలపను తరలించి బట్టీల్లో ఇటుకలను కాల్చేందుకు వాడుతున్నారు. అయినా అటవీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదిలా ఉండగా బట్టీల నిర్వహణకు కనీసం 2 నుండి 5 ఎకరాల భూమి అవసరం. ఇందు కోసం ఆయా పంచాయితీల్లో రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతి తప్పని సరి. దీంతో పాటు కాలుష్య నియంత్రణ అధికారి నుండి అనుమతి తీసుకోవాలి. ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు. వారికి రోజువారీ కూలీ ఎంత, బాలకార్మికులు ఉన్నారా లేదా అనే వివరాలు సమర్పించి అనుమతి తీసుకోవాలి. వ్యవసాయ భూముల్లో బట్టీ నిర్వహిస్తే దానిని రికార్డుల్లో నుండి వ్యవసాయేతర భూమిగా మార్పుచేయించుకోవాలి. కానీ అదేదీ ఇక్కడ పట్టదు. ఈ మొత్తం తతంగంలో ఎటు చూసినా ప్రభుత్వం ఆదాయానికి గండిపడుతోంది.

### ముడుపులతో సరీ...
ఇటుక బట్టీ నిర్వహణ వ్యవహారం మొదలు పెట్టాలంటే కనీసం ఐదారు శాఖల అనుమతులు అవసరం. కానీ ఇక్కడ రెవెన్యూ, స్థానిక పంచాయితీ, మైనింగ్, విద్యుత్, అటవీ, కార్మిక శాఖ అధికారులకు చిల్లర ముడుపులు చెల్లించి ఇటుక వ్యాపారులు తమ ఇష్టాను సారంగా ఇటుకబట్టీలు నెలకొల్పి లక్షల్లో గడిస్తున్నట్లు పుకార్లు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇటుక బట్టీలపై నిఘా పెట్టి ప్రభుత్వాదాయానికి గండిపడకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# రెండు బైకులు ఢీ.. ఒకరి మృతి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెంది ఇద్దరికి కాళ్లు విరిగిన సంఘటన మండల పరిదిలోని పెద్దగోపతి సమీపంలో సోమవారం అర్ధ రాత్రి చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిదిలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన చింతల బాబు, తుప్పతి సత్యనారాయణ (32) డీజిల్ కోసం పెద్ద గోపతి గ్రామం వెళ్లి తిరిగి వస్తున్నారు. పెద్ద మునగాల గ్రామానికి చెందిన రాజారపు నారాయణ అనే వ్యక్తి కూడా డీజిల్ కోసం పెద్ద మునగాలనుంచి పెద్ద గోపతి ద్విచక్రవాహనంపై పెద్దగోపతి డీజిల్ కోసం వెళుతున్నాడు. పెద్దగోపతి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో తుప్పతి సత్యనారాయణకు బలమైన గాయాలు అయ్యాయి. చింతల బాబు, నారాయణలకు కాళ్లు విరగడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మృతుడు సత్యనారాయణకు భార్య త్రివేణి, పాప నిహారికి, బాబు గౌతం ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నీట్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** జిల్లాలో మే 3న నిర్వహించనున్న నీట్ పరీక్షను ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పరీక్షకు మొత్తం 1078 మంది హాజరువుతన్నారని, వీరి కోసం మూడు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం 11 గం. నుండి మ.1.30 గం. వరకు మాత్రమే అనుమతిస్తారని తెలిపారు,. బయోమెట్రిక్ విధానం కారణంగా కేంద్రాలకు అభ్యర్థులు త్వరగా చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుబిట్టమైన భద్రత, సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు ఉంటుందని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాలరావుతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి కందాల రూ. 2.05 లక్షల విరాళం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల పరిధిలోని భైరవునిపల్లిలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి రూ.2,05,000 విరాళం ప్రకటించారు. సోమవారం ఆలయ కమిటీ, గౌడ సంఘం సభ్యులు ఈ వివరాలను వెల్లడించారు. మే 9 నుండి 12 వరకు జరిగే ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా, మే 11న నిర్వహించే మహా అన్నదానానికి కూడా కందాల దంపతులే ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండే కందాలకు, సహకరించిన వున్నం బ్రహ్మయ్యకు, మరికంటి రేణుబాబు కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతీ గింజనూ కొనుగోలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి) సాగుచేసిన రైతులు నష్టపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించిందని ఆయన తెలిపారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ఎక్కడా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వానికే రైతులు అమ్ముకోవాలని సూచించారు. తూకాల్లో తేడాలు రాకుండా జాగ్రత్త పడాలని, ఆరుగాలం కష్టపడి పండించిన రైతును మోసం చేస్తే తగదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సదుపాయాలు కల్పించాలని, ఎండ దృష్ట్యా తాగునీటితో పాటు టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎర్రజెండా పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన పోరాడుతుందని, ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన ప్రతీ పైసాను ఇప్పించే బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడిఓ భారతి, కార్పొరేటర్ శ్రావణి, నాయకులు భూక్యా ధస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, ఈర్ల మల్లేష్, ఈర్ల దుర్గా ప్రసాద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. భారత దేశంలో మోడీ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని హక్కుల పరిరక్షణకు పోరాటమే మార్గమన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ మునుపెన్నడు లేని రీతిలో కార్మిక వర్గంపై దాడి జరుగుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాసి నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించిందన్నారు. కార్మికులకు నష్టం కలిగిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలన్నారు. మేడే స్ఫూర్తితో పోరాటాలు సాగించాలని తెలిపారు. మేడే కేవలం వేడుక మాత్రమే కాదని కార్మికుల పోరాట స్ఫూర్తికి, హక్కుల సాధనకు ప్రతీక అని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో కార్మిక చైతన్యాన్ని చాటిచెప్పేలా మేడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మేడే సందర్భంగా మే ఒకటిన శుక్రవారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద సభ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. మేడే వేడుకల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, తాటి వెంకటేశ్వర్లు, సిహెచ్ సీతామలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, మోహన్‌రావు, జాకీర్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు మెరుగైన వసతులు

(మొదటిపేజీ తరువాయి)



తెలిపారు. అనంతరం సర్దార్ పటేల్ మైదానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న 400 మీటర్ల అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలకు ట్రాక్‌ను సిద్ధం చేసి క్రీడాకారుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిఎస్‌డివో సునీల్‌రెడ్డి, మున్సిపల్ ఈఈ రంజిత్, కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్, కమర్తపు మురళి, కొత్తపల్లి నీరజ, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, సాధు రమేష్‌రెడ్డి, శ్రీరాం హిల్స్ అసోసియేషన్ బాధ్యులు సుజాత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సన్మానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఉద్యోగ సంఘాలు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, డిఆర్‌ఓ పద్మశ్రీ, జడ్పి సిఈఓ దీక్షా రైనా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భద్రాచలం :** మే 3న స్థానిక జూ.కాలేజీ మైధానంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కరపత్రాన్ని మంగళవారం కార్యక్రమ ఉత్సవకమిటీ సభ్యులు పాకాల దుర్గా ప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాకాల మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐఖ్యను పెంపొందించేందుకు, ధార్మిక విలువలను బలపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలంతా స్వచ్ఛందంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సుబ్రహ్మణ్యం, నాగభూషణం, శాస్త్రి, గోపి కిషోర్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివారావు, అన్నపూర్ణ, సిద్దార్థ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సుశీలమ్మ త్యాగం మరువలేనిది

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**



**ప్రజాపక్షం/బోనకల్ :** రాయన్నపేట మాజీ సర్పంచ్, సిపిఐ నాయకురాలు, అమరజీవి తూము ప్రకాశరావు సతీమణి తూము సుశీలమ్మ త్యాగం, చేసిన సేవలు మరువలేనిదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి కొనియాడారు. ఆమె ప్రథమ వర్ధంతి సభను మంగళవారం రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్‌లో నిర్వహించారు. ముందుగా సుశీలమ్మ చిత్రపటానికి ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పేదల హక్కుల కోసం ముఖ్యంగా భూ పంపిణీ కోసం ప్రకాశరావు చేసిన పోరాటంలో అనేక మంది భూములు పంపిణీ చేశారన్నారు. కలకోట చెరువుపై హక్కులు పేదలకు చెందాలని ప్రకాశరావు తుదిశ్వాస వరకు పోరాడారన్నారు. ఆయన అమరత్వం తర్వాత సుశీలమ్మ గ్రామ సర్పంచ్‌గా, సిపిఐ నాయకురాలిగా కమ్యూనిస్టు పార్టీ దన్నుగా నిలిచారని, ఆ అమర దంపతుల వారసత్వాన్ని కొనసాగిస్తూ వారి కుటుంబం కమ్యూనిస్టు పార్టీకి అండగా నిలిచిందన్నారు. కుటుంబసభ్యులు విభిన్న రీతిలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం, ఆదర్శనీయమని తెలిపారు. రానున్నరోజులలోల ప్రకాశరావు, సుశీలమ్మల స్ఫూర్తితో మరిన్ని భవిష్యత్ పోరాటాలకు నాంది పలకాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాడటంలో కమ్యూనిస్టులే ముందు వరుసలో నిలుస్తున్నారని ఆయన తెలిపారు. అనేక కార్మిక, కర్షక చట్టాలను ఎర్రజెండా పోరాట ఫలితంగానే దక్కాయన్నారు. అధికారం లేకపోతే అనేక పార్టీలు కనుమరుగయ్యాయని, అధికారం ఉన్నా లేకున్నా 100 సంవత్సరాల నుంచి ప్రజల మధ్యలో అజేయంగా నిలిచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. సిద్ధాంత బలమే శతాబ్ద కాలంగా మా కమ్యూనిస్టు పార్టీని నిలబెడుతుందని, కమ్యూనిజం అజరామరం, విశ్వవ్యాప్తమని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ దాని ప్రజా సంఘాలు ఇప్పటికీ అలుపెరగని పోరాటాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచందు, మండల కార్యవర్గ సభ్యులు బొమ్మినేని కొండలరావు, కుటుంబ సభ్యులు తూము కోటయ్య, గిరీషమ్మ, మహిళా నాయకురాలు మరీదు ఈశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం పోరాటంతో ఊపందుకున్న ధాన్యం కొనుగోలు




**ప్రజాపక్షం/ తల్లాడ :** గత పదిరోజులుగా మండల వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు నిర్వహించాలని పోరాటం నిర్వహించడం జరిగిందని, దీని ఫలితంగా ప్రభుత్వం మంగళవారం నుండి అన్ని గ్రామాల్లో కొనుగోళ్లను ప్రారంభించిందని ఆ సంఘం తల్లాడ మండల అధ్యక్ష, కార్యదర్శులు కళ్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నిర్ణయాలను సంఘటితంగా పోరాడి మన హక్కులను కాపాడుకునే విధంగా రైతులు ముందుకు వచ్చి ఇదే విధమైన పోరాటాలు చేసి విజయాలు సాధించుకోవాలని అన్నారు. పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్పా అనే అనే నినాదాన్ని వారు మరో సారి గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా మరిన్ని పోరాటాలు చేసేందుకు తెలంగాణ రైతు సంఘం ఎప్పుడూ రైతులకు వ్యవసాయ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తమతో కలిసి వచ్చిన రైతు సంఘం నాయకులకు, రైతులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని చేజార్చుకోవద్దు

**- బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి**



**ప్రజాపక్షం/మధిర :** దశాబ్దాల కాలంగా మధిర వాసులు ఎదురుచూస్తున్న రైల్వే అండర్పాస్ బ్రిడ్జి, ఫుట్ ఓవర్ బ్రిడ్జికి నిధులు మంజూరుకి జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సంసిద్ధతను వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పాలనాపరమైన సాంకేతికపరమైన అనుమతులు కోసం లేఖ రాయడం స్వాగతించదగిన విషయమని బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే అండర్పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే రూ.38.10కోట్లలో కేంద్ర ప్రభుత్వం రూ.34కోట్లను భరించనున్నదని, మిగితా రూ.4.10కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి నివేదిక తయారు చేసి సాంకేతిక అనుమతులు ఇవ్వని పక్షంలో ప్రాజెక్టు రద్దయ్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత మార్చి నెలలోనే తన సంసిద్ధతకు సంబంధించిన లేఖను రాష్ట్ర ప్రభుత్వానికి రాసిందని, ఇప్పటి వరకు ఆ దిశగా ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్లు కనపడటం లేదని శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మధిర వాసిగా మధిర పట్టణ ప్రజల పక్షాన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సత్వరమే పాలనాపరమైన అనుమతులు, సాంకేతిక అనుమతులు లభించేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, నూతక్కి నర్సింహారావు, పాపట్ల రమేష్, మినుగు శంకర్, అనుమోలు సురేష్, పగడాల నాగేంద్రబాబు, మణికంఠ, సోమేశ్వరరావు, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ల కాపర్ వైర్ల దొంగలు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఏసీపీ వసుంధర యాదవ్**




**ప్రజాపక్షం/పెనుబల్లి:** సత్తుపల్లి సబ్ డివిజన్ తో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు చోరీలకు పాల్పడి వాటి నుండి వేరు చేసిన కాపర్ వైర్లతో పట్టుబడిన నిందితులను మంగళవారం అరెస్టు చేసినట్లు సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ మంగళవారం ఉదయం ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో లంకా సాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై మూటలతో తారాస పడినట్లు వారిని విచారించగా మూటలలో కాపర్ వైర్ ఉండటంతో అనుమానం వచ్చి విచారించగా నిందితులు చేసిన నేరాలు అంగీకరించాలని తెలిపారు. నిందితులు చల్లా దశరథరాజు, అల్లం శివ, ముళ్లగిరి రామకృష్ణ, ముద్రబోయిన ఏడుకొండలు గత కొంత కాలంగా సుమారు 50కు పైగా ట్రాన్స్ఫర్లను పగలగొట్టి అందులోనే కాపార్‌ను దొంగలించారని, దశరథ అనే నిందితుడు పై 50 కేసులు ఉన్నాయని ఇళ్లల్లో చోరీలు ట్రాన్స్‌ఫారంలు, మోటార్లు కేసులు రెండు తెలుగు రాష్ట్రాలలో 50 కేసులు ఉన్నాయని మరో ముగ్గురు నిందితులతో కలిసి పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, ఏన్కూరు మండలాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని పలు మండలాలలోని రైతుల కు సంబంధించిన 45 ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ వైర్లు దొంగలించారని ఏసీబీ తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ కు సిఫారసు చేయడం జరిగిందని, కేసును నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 200 కేజీల కాపర్ వైరు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు.

**పోలీసులకు రివార్డు...**

ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఏసీపీ వసుంధర యాదవ్ రివార్డును ప్రకటించి అందజేశారు. విఎం బంజర్ ఎస్సై వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ పి. నాగేంద్ర, సత్యనారాయణ, రాజమల్లులకు ఏసిపి రివార్డు ప్రకటించి అభినందించారు.

# ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కోర్టు నందు ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్‌ను కలెక్టర్ దివాకర టి. ఎస్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ప్రధాన న్యాయమూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 5వ వార్డులో పారిశుద్ధ్య పనులను మంగళవారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ పనులను కౌన్సిలర్ ప్రసాద్ పర్యవేక్షించి, కార్మికులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే ఖమ్మం సూర్యాపేట రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం అందించి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ భాస్కర్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దారుమళ్ల కిరణ్, సిబ్బంది మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో షీటీం ఆధ్వర్యంలో సదస్సు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 6వ వార్డులో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో షీటీం ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. స్రవంతి మాట్లాడుతూ...మహిళలు, విద్యార్థినిలు తమ భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా వేధింపులు లేదా? అనుమానస్పద సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. అలాగే షీ టీం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100లేదా112వంటి హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల హ్యూమనిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి ఎన్ అనిత, ఏఎస్ఐ నాగయ్య, పోలీస్ సిబ్బంది శోభారాణి, సౌజన్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణ సదుపాయం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఆయిల్‌పామ్ రైతులకు రుణాలు మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయిల్‌ఫెడ్ డీఓ శంకర్ మంగళవారం పట్టణంలోని కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్లతో చర్చించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి యూనియన్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ మాట్లాడుతూ అశ్వారావుపేట, వద్లగూడెం యూనియన్ బ్యాంకుల తరహాలోనే ఇకపై సత్తుపల్లిలోనూ ఆయిల్‌పామ్ రైతులకు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దీంతో రుణం కోసం అశ్వారావుపేట, వద్లగూడెం వెళ్లే శ్రమ సత్తుపల్లి ప్రాంత రైతులకు తప్పనుంది. ఐదు ఎకరాలు ఆపైబడి ఆయిల్‌పామ్ సాగు చేసి, మూడేళ్ల తర్వాత ఎఫ్‌కోడ్ పొంది గెలలు నరుకుతున్న రైతులకు ఆయిల్‌ఫెడ్ ట్రైపాడ్ అగ్రిమెంట్ ఆధారంగా రూ.5 లక్షల వరకు క్రాప్ లోన్ వడ్డీతోనే ఈ రుణం మంజూరు చేస్తారని ఆయిల్‌ఫెడ్ డీఓ శంకర్ వివరించారు.

# వితంతువులకు రూ.20 వేల ఆర్థికసాయం

**-దరఖాస్తులకు ఆహ్వానం -ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం కింద సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రకటన**

ప్రజాపక్షం/సత్తుపల్లి: జాతీయ కుటుంబ ప్రయోజిత పథకం (ఎన్‌ఎఫ్‌బీఎస్) కింద అర్హులైన వితంతువులకు రూ.20 వేల ఒకేసారి ఆర్థిక సహాయం అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి పురపాలక సంఘం కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు, 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు కలిగి 13042017 తర్వాత భర్త చనిపోయిన వితంతు మహిళలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు మీసేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సంబంధిత దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. జతచేయాల్సిన పత్రాలు : 1. ఎన్‌ఎఫ్‌బీఎస్ దరఖాస్తు 2. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో 3. రేషన్ కార్డు జిరాక్స్ 4. భర్త మరణ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 5. చనిపోయిన వారి వయసు ధ్రువీకరణ జిరాక్స్ 6. చనిపోయిన వారి ఆధార్ కార్డు జిరాక్స్ 7. దరఖాస్తుదారు ఆధార్ కార్డు జిరాక్స్ 8. ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 9. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 10. బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ అర్హులైన వితంతువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నరసింహ కోరారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ఎఫ్‌పిసి సిఈఓ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మండల పరిధిలోని నీలాద్రీశ్వర స్వామి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కు తాత్కాలిక పద్ధతిలో ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సీఈఓ) గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ కంపెనీ చైర్మన్ జంజు దేవి, బల్లి మనీషా తెలిపారు. కనీస అర్హతలు బిఎస్సి అగ్రికల్చర్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, డిప్లమా తాత్సమాన అర్హతలు కలిగి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి 35 ఏళ్ల లోపు వయస్సున్న అభ్యర్థులు ఈ నెల 2వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటల లోపు ఐకెపి ఉషాకిరణాలు మండల సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎఫ్‌పిసి లో వాటధనం కలిగిన కుటుంబ సభ్యులకు, ఎస్‌హెచ్‌జి సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

## అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య హక్కులపై దాడి..

**- ముందస్తు అరెస్టుతో విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయలేరు**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** రాష్ట్రవ్యాప్తం గా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరుగు హలో విద్యార్థి చలో సీఎం ఇంటికి కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీనీ జూలూరుపాడు పోలీసులు రాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయమంటే అక్రమ అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు ఆరోపించారు. తక్షణమే పెండిగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక పోతే విద్యార్థులు ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వంశీ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వారు మండిపడ్డారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు జిల్లా సమితి సభ్యులు గుగులోతు అనిల్ కుమార్, బానోతు బాలాజీ, అరెస్టు అయ్యారు.

## అమరుల ఆశయాలను సాధించాలి

**- వేముల వెంకటేశ్వర్లుకు ఘన నివాళులు**





**ప్రజాపక్షం/పాల్వంచ :** అమరుల ఆశయాలను సాధించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం అన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సమితి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు గత కొద్ది రోజులుగా అనారోగ్యం భారిన పడి చికిత్స తీసుకొంటూ మంగళవారం మృతి చెందాడు. దీనితో సిపిఐ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సంధర్శించారు. అరుణ పతాకాన్ని కప్పి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం విశ్వనాధం మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పాల్వంచ ప్రాతంలో పార్టీ విస్తరణకు నిరంతరం కృషి చేశాడని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను సాధించటానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ముత్యాల విశ్వనాధం వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు,నరహరి నాగేశ్వర రావు, ఇరుకు రామారావు, సంజీవరావు, అశోక్, అల్లి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## కోర్టు వివాదంలో ఉన్న భూమిని అమ్మేశారంటూ లక్ష్మణ్ ఆవేదన

**-అసలు పట్టాదారికి తెలియకుండా కొనుగోలు ఎలా..అంటూ ప్రశ్న**



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కోర్టు వివాదంలో ఉన్న భూమిని తన అనుమతి లేకుండా అమ్మేశారని లకావత్ లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాలో మాట్లాడుతూ తనకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు. లకావత్ తులిసియా అనే వ్యక్తికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉండగా కుటుంబ భూమిని వారసత్వంగా పంపకం చేసినట్లు తెలిపారు. పెద్ద కుమారుడు లకావత్ రత్నకు 19 గుంటలు, రెండో కుమారుడు లకావత్ శంకర్‌కు 19 గుంటలు, మూడో కుమారుడు లకావత్ లక్ష్మణ్‌కు 19గుంటలు, నాలుగో కుమారుడు లకావత్ కిషన్‌కు 19గుంటలు, కుమార్తె రాంబాయికి 4గుంటల భూమి ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో చిన్న తమ్ముడు లకావత్ కిషన్ తన వాటా భూమిని అమ్ముకోవడం తనకు అభ్యంతరం కాదని, అయితే తనకు సంబంధించిన 19గుంటల భూమిని తేజావత్ చందర్ అనే వ్యక్తికి విక్రమించడం అన్యాయమని లక్ష్మణ్ ఆరోపించారు. గత సంవత్సరం నుండి ఈ భూమిపై వివాదం కొనసాగుతోందని, నా భూమిని అమ్మడానికి నువ్వెవరు, కొనడానికి వారెవరు అంటూ పలుమార్లు గ్రామ స్థాయిలో పంచాయితీలు జరిగినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్‌లో పిటిషన్లు ఇచ్చామని, ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. ఈ విషయం పోలీస్ అధికారులకు కూడా తెలిసినప్పటికీ, మంగళవారం తనకు సమాచారం ఇవ్వకుండా తన తమ్ముడు లకావత్ కిషన్ ఉసిరికాయలపల్లికి వచ్చి తేజావత్ చందర్‌కు భూమి గట్టు రాళ్లు పాతిస్తున్నాడని ఆరోపించారు. తనకు సమాచారం అందగానే 100 డయల్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు, అలాగే మీడియాకు కూడా తెలిపినట్లు చెప్పారు. తాను లేని సమయంలో భూమి కొలతలు వేయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ వ్యవహారానికి కొంత మంది గ్రామస్తులు సహకరిస్తున్నారని కూడా లక్ష్మణ్ ఆరోపించారు. కోర్టులో కేసు ఉన్న భూమిపై తీర్పు వచ్చే వరకు ఎలాంటి లావాదేవీలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామ పెద్దలు కూడా న్యాయంగా వ్యవహరించాలని గ్రామస్తులను కోరారు.

## పొన్నెకల్లుకు నూతన హంగులు

**సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో అభివృద్ధి బాటలో గ్రామం**







**సూచికబోర్డులు, సీసీరోడ్లు, వీధి లైట్లతో మెరుగైన వసతులు**

**ఆదర్శంగా నిలుస్తుండటంపై ప్రజల ప్రశంస**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లు గ్రామ పంచాయతీ నూతన హంగులతో అభివృద్ధి దిశగా దూసుకుపోతోంది. గ్రామ సర్పంచ్ కోటి శ్రీను సహకారంతో కార్యదర్శి తిలక్ కిషోర్ ఆలోచనలతో గ్రామం రోజురోజుకు కొత్త రూపును సంతరించుకుంటోంది. గ్రామంలో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందిస్తుండటంతో పాటు గ్రామ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు చర్యలు చేపట్టారు. వీధులను శుభ్రంగా ఉంచేందుకు నిరంతర చర్యలు కొనసాగుతున్నాయి. ఊరికే కాకుండా చుట్టు పక్కల గ్రామాలకు వెళ్లే వారికి సులభంగా దారి తెలిసేలా గ్రామంతో పాటు ఖమ్మం సూర్యాపేట రాష్ట్రీయ రహదారిపై సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సూచిక బోర్డులు గ్రామానికి వచ్చే వారికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఇక్కడ చెత్త వేస్తే రూ.500 జరిమాన అనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. అదేవిధంగా గ్రామంలో పలు ప్రాంతాల్లో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి సమయంలో ప్రజలకు భద్రత, సౌలభ్యం పెరిగింది.ప్రధానంగా సర్పంచ్‌కార్యదర్శి సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ ప్రజలకు వరంగా మారాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కృష్ణార్జునుల్లా కలిసి పని చేస్తున్న ఈ ఇద్దరి కృషితో అభివృద్ధి దిశగా ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.

**చేపట్టిన పనులు...**

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలో మూడు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల ద్వారా మిషన్ భగీరథ నీళ్ల సరఫరా చేస్తున్నారు. వేసవికాలంలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా 90కెఎల్ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు వద్ద బోరుకు 5హెచ్‌పీ మోటారు ఏర్పాటు చేశారు. పైప్‌లైన్ లీకేజీలు సరిచేయడంతో పాటు హ్యాండ్ బోర్ పంపులను మరమ్మత్తులు చేసి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామంలోని అన్ని డ్రైనేజీలకు సిల్ట్ రిమూవల్ పనులు చేపట్టారు. డ్రైనేజీల్లో బ్లీచింగ్, దోమల నివారణ మందులు స్ప్రే, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా ఆరోగ్యకర వాతావరణం కల్పిస్తున్నారు. ఇక గ్రామ అభివృద్ధిలో భాగంగా పలు పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రతి రోడ్డును డోజర్‌తో శుభ్రపరచడం, జెసిబి సహాయంతో జంగిల్ క్లియరెన్స్ చేయడం, సెగ్రిగేషన్ షెడ్డు పరిసరాలను శుభ్రపరచడం, స్మశానవాటికను అభివృద్ధి చేయడం వంటి పనులు పూర్తి చేశారు. గతంలో నిలిచిపోయిన నూతన పంచాయతీ భవనం పనులను తిరిగి ప్రారంభించడం జరిగింది. అలాగే పంచాయతీ కార్యాలయానికి అవసరమైన చైర్లు, ర్లు, కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్లు కొనుగోలు చేసి మౌలిక వసతులను మెరుగుపరిచారు. నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్కు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి పంచాయతీ ప్రతీ సేవలను ఇక్కడి నుంచే అందిస్తున్నారు.

### ప్రజలకు ఏ సమస్య రానివ్వను



ప్రజలు ఏ నమ్మకంతోనైతే నన్ను గెలిపించి ఈ బాధ్యతను అప్పగించారో ఆ బాధ్యతకు మరింత వన్నె తెచ్చేలా ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు ఏ సమస్యరానివ్వను. అర్హులైన నిరుపేదలకు ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్థలల్లో ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు సేవకునిగా ఉంటాను.

**- సర్పంచ్, కోటి శ్రీను**

### ప్రజలకు అందుబాటులో



ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి తలలో నాలుకగా సేవలు అందిస్తాను. సర్పంచ్, పాలక వర్గం, ప్రజల తోడ్పాటు చాల బాగుంది. ముందు కూడా ప్రతి ఒక్కరి సహకారంతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతా.

**- కార్యదర్శి, తిలక్ కిషోర్**

## పాల్వంచలో పెట్రోల్ కష్టాలు

**- బ్లాక్‌లో జోరుగా విక్రయాలు**



**ఏపజాపక్షం/పాల్వంచ :** పాల్వంచలో పెట్రోల్ కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. బ్లాక్‌లో జోరుగా విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా చేసుకొన్న కొందరు కిరాణా షాపు యాజమానులు లీటర్ పెట్రోల్‌పై రూ. 50/లు అదనంగా దోచుకొంటున్నారు. పశ్చిమాసియాలో జరుగుతున్న అమెరికా, ఇరాన్ మద్యన జరుగుతున్న యుద్ధం కారణంతో దేశానికి చమరు దిగుమతులు తగ్గి పెట్రోల్, డిజిల్ కొరత ఏర్పడిందంటూ, దిగుమతుల ఖర్చు భారీగా పెరిగిందని దీనితో ధరలు పెంచవచ్చనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. చమురు నిల్వలు మరో మూడు నెలలకు సరిపడా ఉన్నాయని సంభంధిత శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు దేశంలో అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి లాంటి ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో ఎలాగైనా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ సర్వ శక్తులు ఒడ్డుతున్నది. ఎన్నికల నేపద్యంలో చమురు ధరలను పెంచకుండా ఉంటున్నదని, పోలింగ్ ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై భారీగా ధరలు పెంచవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. 25 నుండి 30 రూపాయల వరకు ధరలు పెంచుతారని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. పాల్వంచలో పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలైనాయి. వాహనదారులు పెట్రోల్ బంక్‌ల వద్ద బారులు తీరుతున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కొందరు కిరాణా షాపు యాజమానులు వందల లీటర్లను కొనుగోలు చేసి స్టాక్ చేస్తున్నారు. దీనితో ప్రభుత్వ అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. డీజిల్ కొరత నేపద్యంలో కొందరు గుత్తేదారులు తమ పనులు నిలిపివేశారని సమాచారం. గంటల తరబడి లైన్‌లో నిలబడలేక వాహనదారులు కిరాణ షాపులను ఆశ్రయిస్తున్నారు. అంది వచ్చిన అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొంటున్న షాపుల యాజమానులు లీటర్ పెట్రోల్ ను 150 నుండి 170 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. అదనంగా 50 నుండి 60 రూపాయలు దోచుకొంటున్నారు. పెట్రోల్ బంక్‌లో పని చేసి కొందరు వ్యక్తులు కిరాణా షాపు యాజమానులతో కుమ్మక్కై పెట్రోల్, డీజిల్ ను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కొరవడిన పర్యవేక్షణ:**

పెట్రోల్ బంక్‌లలో ఇందన కొరతపై పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. దీనితో పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పౌర సరఫరా అధికారులు స్పందించి పెట్రోల్ కొరతపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బుకింగ్ చేసినా అందని సిలిండర్

**-బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయం**

**-సంబంధిత అధికారులు చర్యలు కరువు**



**ప్రజాపక్షం/పినపాక:** మన దేశంలో ఇప్పటికిప్పుడు గ్యాస్ సమస్యలు లేవని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం వంట గ్యాస్ సరఫరా వ్యవహారం ప్రజలకు చుక్కలు చూపిస్తోంది. వంట గ్యాస్ సంక్షోభం సామాన్య గృహ వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గ్యాస్ బుకింగ్ చేసి వారాలు గడుస్తున్నా డెలివరీ చేయకపోవడంతో పినపాక మండలంలో వినియోగదారులు నిత్యం ఏజెన్సీల గ్యాస్ డీలర్ల చుట్టూ ప్రదక్షిణచేయాల్సి వస్తోంది. క్షేత్రస్థాయిలో ఓటీపీ సమస్య వినియోగదారులను ముప్పు తిప్పలు పెడుతోంది. ఫలితంగా గ్యాస్ లోడ్ల కోసం సామాన్యులు ఆశగా ఎదురుచూడాల్సిన దుస్థితి దాపురించింది. మరో వైపు వాణిజ్య గ్యాస్ కొరత హోటల్ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఫలితంగా హోటళ్లు, చిరు వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో అధిక రేట్లకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి. ఈ ఆర్థిక భారాన్ని పూడ్చుకునేందుకు కొందరు వ్యాపారులు ఉన్న దాని కంటే ఎక్కువగా పెంచి విక్రయిస్తున్నారు. దీంతో రోజువారీ కూలి పనులు చేసుకునే బడుగు జీవులకు నెలకొచ్చే స్వల్ప ఆదాయంలో చిల్లుపడుతోంది. సామాన్య ప్రజలు ఇంటిలో వంట చేసుకోలేక, బయట అధిక రేట్లకు కొని, తినలేక నరకయాతన అనుభవిస్తున్నారు. చాలా మంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో అమ్ముకుంటున్నట్లు బలమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గృహాలకు వాడే గ్యాస్‌ను వ్యాపారులకు దొడ్డిదారిన అమ్ముతున్నారు. ఒక్కో సిలిండర్‌పై అదనంగా రూ 400 నుండి రూ 500 వరకు తీసుకుంటున్నారు. గ్యాస్ ధరలను అధికంగా పెంచేశారు. గృహ అవసరాల సిలిండర్ తప్పని సరి కావాల్సినవారు ఎంత లేదన్నా రూ 1200 నుంచి 1400 వరకు చెల్లిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండల వ్యాప్తంగా దొడ్డిదారిన అమ్ముతున్న వ్యాపారులపై అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. వినియోగదారు ఆన్లైన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ గ్యాస్ సరఫరా లేదంటూ తిప్పి పంపిస్తున్నారు. అదే అదనంగా డబ్బులు ఇచ్చేవారికి మాత్రం దొడ్డిదారిన గ్యాస్ అందజేస్తున్నారంటూ పలువురు పేర్కొంటున్నారు. అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదంటే పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

## అటు నాటు ఇటు నీటు సారా



**ఒక్కో సీసాపై రూ. 50 అదనం**

**వైన్స్ పక్కనే బెల్ట్ షాపులు తెరస్తున్న మద్యం మాఫియా**

**తెల్లవార్లు అక్రమంగా మద్యం అమ్మకాలు**

**ఆమ్యామ్యాల మహిమా.. లేక అంతర్గత ఒప్పందమా..?**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గంలో నాటు సారా ఓ పక్క, నీటు సారా మరో పక్క గ్రామాలు, పట్టణాలలో గుప్పుమంటుంది. అటు నాటు సారాని, ఇటు నీటు సారాని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ వైపుగా దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలోని పలు గ్రామాలలో యధేచ్చగా నాటు సారా బట్టీలు వెలుగుతుండగా, మిగిలిన గ్రామాలలో నీటు సారాను బెల్ట్ షాపులతో అక్రమంగా విక్రయిస్తుంది మాఫియా. ఇంత జరుగుతుందా ఎక్సైజ్ శాఖ బెల్టు తీయకపోవడానికి కారణం ఆమ్యామ్యాలు అందటమో లేక అంతర్గత ఒప్పందమే కారణమని మండిపడుతున్నాయి ప్రజా సంఘాలు.

**కాపు సారా కంపు..**

కల్లూరు మండలంలోని పలు తండాలలో కాపుసారా భట్టీలు యదేచ్చగా కొనసాగుతున్నాయని ఈ తంతంతా ఎక్సైజ్ శాఖకు తెలుసనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో గంజాయి, కాపు సారా మద్యం 24 గంటలు అందుబాటులో ఉండటంతో యువత పెడదారి పడుతుందని. ఈ మూడింటి పై జులుం ప్రదర్శించాల్సిన ఎక్సైజ్ శాఖ ఆవైపుగా చర్యలు తీసుకోకపోవడం ఏమిటని మండిపడుతున్నాయి ప్రజా సంఘాలు. కాపు సారా కంపుతో కల్లూరు మండలం మసకబారుతుండగా మద్యం మాఫియా, గంజాయి మత్తుతో మిగిలిన మండలాలలోని ప్రజలు తమ జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలోని తల్లాడ, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో వైన్ షాపుల పక్కన అనధికార బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తున్న మద్యం మాఫియా 24 గంటలు మధ్యాహ్నం అక్రమంగా విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్న ఎక్సైజ్ శాఖ కళ్ళకు ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఒక్కో సీసాకు రూ. 50 అదనం..**

నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ కంటే తక్కువ సీసాపై 50 నుంచి 70 వరకు అదనంగా వసూలు చేస్తూ మద్యం విక్రయాలు కొనసాగిస్తుంది బెల్ట్ మాఫియా. అంతేకాకుండా గుడి, బడి వద్ద కూడా ఈ బెల్ట్ మాఫియా 24 గంటలు షాపులు అందుబాటులో ఉంచుతూ జంకు బంకు లేకుండా మద్యం విక్రయాలు కొనసాగిస్తుంది. సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో జనసంచారం గల ఆటో అడ్డా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఓ బెల్ట్ షాపు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, మద్యం సేవించడానికి వస్తున్న వారు వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుడడంతో ఉదయం, సాయంత్రం వేళ ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని సమీప షాపుల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ బెల్ట్ షాపు ఏర్పాటు చేయడం ఏమిటని దీనిపై ఎక్సైజ్ శాఖ వారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. స్థల యజమాని సైతం డబ్బులకు కక్కుర్తి పడి, ఇటువంటి అక్రమ వ్యాపారాలకు స్థలాలను అద్దెకి ఇవ్వటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చీల పక్కన, ఎదురుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే అధికారుల మౌనం ఏమిటిని మద్యం మాపియాకు అధికారులు గులాం గిరి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ప్రజలు. మాటలకే పరిమితం అవుతున్న అధికారులుబెల్ట్ షాపులు, కాపుసారా, గంజాయి విక్రయాలపై అధికారులను వివరణ కోరేందుకు పోన్ లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చెయ్యలేదు. నాటుసారా కంపుతో, నీటుసారా అక్రమాలతో సత్తుపల్లి నియోజకవర్గం ఉక్కిరిబిక్కిరవుతోంది. ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డ యంత్రాంగం మేల్కొనకపోతే రేపటి తరం మత్తులోనే మగ్గిపోయే ప్రమాదం ఉంది.

## బాలికల భవిష్యతే దేశ భవిష్యత్తు

**-అవగాహనతోనే రక్షణ**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బూర్గంపాడు గ్రామ పంచాయితీ ఆవరణలో మంగళవారం కిశోర బాలికల భద్రత, టీనేజ్ ప్రెగ్నెన్సీలు, ఎల్లోప్‌మెంట్ కేసుల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామీణ స్థాయిలో విశేష స్పందన పొందింది. ఈసందర్భంగా సిడిపిఓ రేవతి మాట్లాడుతూ బాలికలు విద్యను ఆయుధంగా తీసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. బాల్య వివాహాలు, చిన్న వయస్సులో గర్భధారణ వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. సోషల్ మీడియా ప్రభావానికి లోను కాకుండా, సమయాన్ని సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో జమలారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, గ్రామ సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఏపిడి నిలేష్, డిపిఎం సురేష్‌రెడ్డి, ఎంఈఓ వై సింహారాజు, ఏపీఎం హేమంతిని, ఈఓ బర్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, హెచ్ఈవో రవి, సూపర్వైజర్లు సక్కుబాయి, స్వరాజ్యం, సీసీలు తులసి, లీలావతి, సునీత, మండల సమాఖ్య సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాలగొన్నారు.

## రిలే నిరాహార దీక్ష 34వ రోజు

**-ఈనెల 30 నుండి సమ్మెకు సిద్ధమవ్వాలని పిలుపు**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న దీక్షలో ఐటీసీ శ్రమశక్తి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బీఆర్‌టియూ అధ్యక్షులు కుందూరు పెద్దిరెడ్డి, జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, ఐటీసీ ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వుర్లుగొండ వీరన్న పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు కాంట్రాక్ట్ కార్మికులు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కందల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యానికి పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా ఎటువంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 34 రోజులుగా నిరసనలు కొనసాగుతున్నప్పటికీ పరిష్కారం లేకపోవడం వల్ల కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని కాంట్రాక్ట్ కార్మికుల ఏకమై ఈనెల 30వ తేదీ నుండి సమ్మెకు సిద్ధంగా ఉండాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది.

## బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన**



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపాలని జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. మంగళవారం 99 ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చంద్రుగొండ కేజీబీవీలో జరిగిన టీనేజ్ యువతులకు గర్భం అనే అంశంపై జరిగిన అవగాహన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికల చదువును తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. చదువులో ఆడ మగ అనే వివక్ష పనికిరాదన్నారు. పద్దెనిమిది ఏండ్లలోపు చిన్నారులకు పెళ్లిలు చేయడం వల్ల పుట్టే పిల్లలు అనారోగ్యంతో పాటు, తల్లికి సైతం ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాలికలు సైతం సైబర్ నేరాలు, సెల్‌ఫోన్లకు అలవాటు పడవద్దన్నారు. ఈసమావేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి, ఎంపిడివో అశోక్, సిడిపిఓ సలోమీ, కేజీబీవీ స్పెషల్‌ఆఫీసక్ కవిత, ఏపిఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తలు తప్పని సరి



**ప్రజాపక్షం/పినపాక:** మండుతున్న ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ కార్మికులు తప్పని సరిగా రక్షణ చర్యలు పాటించాలని సీతారాంపురం గ్రామ సర్పంచ్ అనిత సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించిన సందర్భంగా ఆమె కార్మికులతో మాట్లాడారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు ఉదయం త్వరగా పనులు ప్రారంభించి, మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పని చేసే సమయంలోఏ తలపై టోపీ ధరించడం, తరచుగా నీరు తాగడం, ఓఆర్ఎస్ వంటి ద్రావరణాలు ఉపయోగించడం ద్వారా వడదెబ్బ నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. అనంతరం కార్మికులకు ఓఆర్ఎస్ అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సెక్రటరీ ఉపేందర్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్‌లో మెగా గ్రామసభ నిర్వహించండి..

**- ఎంపీడీఓ సుభాషినికి వినతిపత్రం అందజేసిన మదర్ థెరిసా సేవాసమితి**



**ప్రజాపక్షం/చుంచుపల్లి :** రుద్రంపూర్‌లో ప్రత్యేకమైన మెగా గ్రామసభ నిర్వహించాలని కోరుతూ విశ్వమాత మదర్ థెరిసా సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు జి.యాకయ్య సభ్యులతో కలిసి మంగళవారం చుంచుపల్లి ఎంపీడీఓ సుభాషినిని కలిసి వినతిపత్రం అందజేసారు. అనంతరం ఎంపీడీఓతో మాట్లాడుతూ రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూం ఇల్లు లాంటి ఎలాంటి ప్రభుత్వ పథకాలకు గ్రామస్థులు నోచుకున్న పాపాన పోలేదని తెలిపారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్ గ్రామపంచాయతీలలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలతో మెగా గ్రామసభ నిర్వహించాలని కోరారు. అంతేగాక ఆయా ప్రాంతాల అంతేగాక ఆయా ప్రాంతాల ముఖ్యులు, మసీదు కమిటీ, చర్చి కమిటీ, ఆలయ కమిటీ, తాపీ సంఘము, ఆటో సంఘము, వ్యాపార వర్గాల ప్రజలు సీనియర్ సిటిజన్స్, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతోపాటు ఇంటింటికి తిరిగి 200 మందితో సంతకాల సేకరణ నిర్వహించామని తెలిపారు. మెగా గ్రామసభ నిర్వహించడం ద్వారా గ్రామ ప్రజలకు మేలు కలిగే విధంగా చూడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సేవా సమితి అధ్యక్షులు గూడెల్లి యాకయ్యతోపాటు బోట్ల ప్రభాకర్, చింతల రాములు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ దివాకర టి.ఎస్ డా॥ పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు ఆరువేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి రోజుకు 80వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. విజయ డెయిరీ

**-ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన కలెక్టర్**

నమూనాను ప్రతిరూపంగా తీసుకుని అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులను లబ్దిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించేవిధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్దిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.లబ్దిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు. లబ్దిదారుల కోసం నాన్ కో ఆపరేటివ్ బ్యాంకు ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని దశల వారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో ట్రైబల్ వెల్ఫేర్ బిసి, ఎస్సి, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఎపిఎం, సంబంధిత మండల ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వీయగణనను సద్వినియోగం చేసుకోండి

**-మేయర్ పునుకొల్లు నీరజ**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జనాభా గణన 2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన)ను ఖమ్మం నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజ నివాసంలో కుటుంబ, నివాస వివరాలను (స్వీయ గణన) ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్యూమరేటర్ ఇంటికి రాక ముందే ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మే 10 వరకు జరిగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం తదితర అంశాలను సులభంగా నమోదు చేయవచ్చునని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, మేనేజర్ పి. శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**స్వచ్ఛ సర్వేక్షన్‌కు ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి :**

స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగర ప్రజలంతా పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ (అభిప్రాయాలు) అందించి ఖమ్మం నగరాన్ని అగ్రస్థానంలో నిలపాలని మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మేయర్ పునుకొల్లు నీరజ సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌ను అందించారు. ఫీడ్‌బ్యాక్ కోసం https://cf.sbmurban.org లో తమ అభిప్రాయాలను తెలపాలని నగర ప్రజలకు సూచించారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికులు ర్యాలీ

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని మున్సిపాలిటీ కార్మికులు తొమ్మిది నెలల వేతనాలు కొరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గత తొమ్మిది నెలల నుంచి పెండింగ్ వేతనాలు కార్మికులకు చెల్లించనందున మంగళవారం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మున్సిపాలిటీ కార్మికుల సంఘ నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్ మియా సంయుక్తంగా మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించనందున మూడు సార్లు సబ్ కలెక్టర్, చైర్మన్, మున్సిపాలిటీ మేనేజర్ కు మేనేజర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని, ఏప్రిల్ చివరిలో ప్రత్యేక బడ్జెట్, లేదా మున్సిపాలిటీ ఆదాయం, నుంచి వచ్చిన దాని నుంచి 15వ ఆర్థిక సంఘం, బడ్జెట్ నుంచి వేతనాలు అందిస్తామని మూడుసార్లు కూడా హామీ ఇచ్చి విస్మరించారని విస్మరించడంతో, జీవన భారం, కుటుంబ భారం,ఇబ్బందికరంగా ఉందని కనుక మున్సి




పాలిటీ కౌన్సిలర్లకు వినతి పత్రాలు ఆ తర్వాత రెండో తారీకు నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామని సంఘనాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, మణిరాజ్, సుధాకర్, చిన్న యశోద, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** 2002 నుంచి 2025 వరకు ఉన్న డేటాను సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులు ఖచ్చితంగా పూర్తి చేయాలని హైదరాబాద్ సిఈవో కార్యాలయ ఎస్‌డిసి శ్రీరాంప్రసాద్ తెలిపారు. ఎస్‌డిసి శ్రీరాం ప్రసాద్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మంగళవారం ఖమ్మంలో 2002 నుంచి 2025 వరకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనుల డేటా సమన్వయంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌డిసి శ్రీరాంప్రసాద్ మాట్లాడుతూ 2002 నుంచి 2025 వరకు ఉన్న రికార్డులను సమగ్రంగా సమన్వయం చేసి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పనులను ఖచ్చితత్వంతో సమయానికి పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో డేటా నాణ్యతను నిర్ధారిస్తూ ఎటువంటి పొరపాట్లు లేకుండా పనులు నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ బిఎల్‌వోలు, సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అవసరమైన వివరాలను సకాలంలో అప్‌డేట్ చేస్తూ పనుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌డిసి (ఐపిటి రైల్వేస్) ఖమ్మం ఎంఏ రాజు, సూపరింటెండెంట్ (ఎలక్షన్స్), అన్సారీ నయాబ్ తహసీల్దార్ (ఎలక్షన్స్), ఖమ్మం, పాలేరు నియోజక వర్గాలకు చెందిన బిఎల్‌వో ఆఫీసర్లు, బిఎల్‌వో సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్‌వాడీ గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం అన్నారుగూడెం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో అంగన్వాడీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ గోర్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి) హజరయ్యారు. ముందుగా వారు పిల్లలకు న్యూట్రిషన్, అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి పిల్లలకు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా తదుపరి పిల్లలు ప్రైమరీ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు సర్టిఫికెట్స్ అందచేశారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు చాలా బాగుందని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా పిల్లలకు ఉంచి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అందచేయాలని తెలిపారు. గర్భిణీలకు, చంటి పిల్లలకు సరైన న్యూట్రిషన్ అందించి వారి ఆరోగ్య స్థితిని మెరుగుపరిచి బావిభారత పౌరులుగా తయారు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, విద్యా, వైద్యా ఆరోగ్య పంచాయతీ రాజ్, ఇజిఎస్, రెవెన్యూ, ఆశా కార్యకర్తలు, మల్టీపర్పస్ తదితర అన్ని విభాగాల సిబ్బంది, గర్భిణీలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఆయిల్ కంపెనీలు

**కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు : వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

**ప్రజాపక్షం/వైరాః** డీజిల్, పెట్రోల్ కొరతలను కావాలనే ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని బెంగాల్ ఎన్నికల తర్వాత భారీగా పెట్రోల్, డీజిల్ ధర ను పెంచనున్నారని అందులో భాగంగా ఈ ఆయిల్ కొరత సృష్టిస్తున్నారని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రజలు డీజిల్, పెట్రోల్ , గ్యాస్‌కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉదయం నుంచి సాయం త్రం వరకు క్యూలో నిలబడాల్సిన పరిస్థితిఏర్పడిందని, ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తూ నరేంద్ర మోడీ కార్పొరేట్ కంపెనీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పెట్రోల్ డీజిల్ దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి వెంటనే రాజానీమా చేయాలని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం మొద్దు నీద్ర వీడి కార్పొరేట్ జపం మాని ప్రజల కష్టాలు తీర్చాలని ఆయన అన్నారు. ప్రజల సమస్యలపై ఆయిల్ కొరతపై కాంగ్రేస్ అగ్ర నాయకత్వం కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడుతుందని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ప్రజల ఇబ్బందులు తొలగించాలని కట్ల సంతోష్ తెలిపారు.



# ఓ కుటుంబం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలోని ఓ కుటుంబం తమపై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మధిర పట్టణంలో లడకబజార్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ గుండెమెడ బాలాజీ, కుటుంబసభ్యులు తమపై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, మధిరలో అనేక మంది ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే వాటిని తొలగించకుండా తాము ఎంతో కష్టపడి కట్టించుకున్న ఇంటి ముందు చిన్న మెట్లను ఏర్పర్చుకుంటే వాటిని ఏకపక్షంగా తొలగించారని ఆరోపిస్తూ మెయిన్‌రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. మున్సిపల్ కమీషనర్ స్పందించి మాకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని బాధితులను సముదాయించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# కట్టలేరు ప్రాజెక్టు మరమ్మతులు పరిశీలన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండలంలోని కట్టలేరు ప్రాజెక్టు సెకండ్‌ఫేస్ మరమ్మతు పనులను ఇరిగేషన్‌శాఖ ఎస్ఇ వాసంతి , ఈఈ మధులు మధిర ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. కట్టలేరు ఆధునీకరణ రూ.36.50కోట్లతో గత కొన్ని రోజుల క్రితం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కచే శంకుస్థాపన పనులు నిర్వహించారు. వేగవంతంగా జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డిఇఇ సాంబశివరావు, ఇరిగేషన్ సిబ్బంది, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలపురెడ్డి నాగిరెడ్డి, కాంట్రాక్టర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



# వన మహోత్సవ మొక్కలు దగ్ధం

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని లింగాల, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి తదితర గ్రామాల రహదారులు ఇరువైపులా ఉపాధి హామీలో భాగంగా నాటిన వన మహోత్సవ మొక్కలు దగ్ధమయ్యాయి. కొందరు రైతులు తమ పొలాల్లో ఉన్న వరికొయ్యలు కాల్చేందుకు నిప్పు పెట్టగా కాలుకొంటూ రోడ్డు ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలు దగ్ధమయ్యాయి. వాటిని కొన్ని రోజులపాటు పంచాయతీలు పెంచి పోషించి పెరిగిన తర్వాత అకస్మాత్తుగా నిప్పు పెట్టడం వలన దగ్ధమయ్యాయి. దీంతో వాటికి పెట్టిన ఖర్చు వృధా అయినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ విషయమై అధికారులు చర్యలు కు సిద్ధమైనట్లు తెలుస్తోంది.



# పూర్వం వ్యవసాయ భూముల దారి ఆక్రమణ

**- రైతులను ఇబ్బందులు పెడుతున్న ఆక్రమణదారులు**
**- పూర్వ వ్యవసాయ భూమి దారి కోసం రైతుల పట్టు**







**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పూర్వం నుండి వ్యవసాయ భూములకు వెళ్లే దారిని కొందరు రైతులు దారిని ఆక్రమించుకొని క్రింది రైతులను వ్యవసాయ పనులు చేసుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నామని మరల మండల తాహసిల్దార్ కి విన్నవించుకున్నామని ఇంత వరకు ఆ దారి సమస్యకు పరిష్కారం దొరకలేదని రైతుల ఆరోపిస్తున్నారు. రైతులు చెప్పిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు రైతులు పిండిప్రోలు రెవెన్యూ పరిధిలోని 174, 175, 176, 235, 236 సర్వే నెంబర్లలో పూర్వం నుండి మా పూర్వీకులు నడుస్తున్న వ్యవసాయ భూములకు వెళ్లే రహదారిని కొందరు రైతులు ఆక్రమించుకొని కింది రైతులను దారి లేకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంట ఉన్న రేగడి భూములు ఉండగా ఆ రేగడి భూములలోకి పూర్వం నుండి పిండిప్రోలు సమీపము నుండి దమ్మాయి గూడెం వరకు రోడ్డు ఉన్నట్లు నక్షాలో ధరణి సైట్ లో చూపిస్తుందని కాలక్రమమైన ఖమ్మం వరంగల్ ప్రధాన రోడ్డు మార్గం రావడంతో ఆ రోడ్డుని కొందరు రైతులు ఆక్రమించుకొని వ్యవసాయం సేద్యం చేసుకుంటున్నారని ఆక్రమణకు గురైన రహదారిలో వెళ్ళవలసిన క్రింది రైతులు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తున్నారు వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి కింది రైతులకు ఆ క్రమంలో ఉన్న రహదారిని హద్దులు ఏర్పాటు చేసి రహదారి సౌకర్యం కల్పించాలని రహదారికి ఇబ్బంది పడుతున్న టెన్కటి సిమోన్, టెన్కటి సైదులు, చామకూరి నరసయ్య, కేశనబోయిన విజయ, పులుగుజ్జు శీను, పులుగుజ్జు ఉపేందర్, గొలుసు మలాసుర్ కోరుతున్నారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటిడిఏ ఏపిఓ డేవిడ్ రాజు**



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు వేసవి సెలవుల్లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ఏపిఓ జనరల్ డేవిడ్ రాజు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్యాంపులో విద్యార్థులు పలు రకాల శిక్షణలు పొందటాన్ని చూసిన ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, తనలో దాగున్న ప్రతిభాపాఠవాలను వెలికి తీసేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. 15 రోజుల పాటు అందించే ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎం రమేష్, అలివేలు మంగతాయారు, హెచ్‌ఎం సుభద్ర, సుజాత, నాగలక్ష్మి, మహాలక్ష్మి, ఆమని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీజేఎస్ 8వ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** తెలంగాణ జన సమితి(టీజేఎస్)పార్టీ 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని జెండాను ఆవిష్కరించి, అనంతరం మాట్లాడుతూ అవినీతి నిర్మూలన, సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ లక్ష్యాలతో టీజేఎస్ ఏర్పడిందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పదవులకు దూరంగా ఉండటం పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న ఆశయ సాధన కోసం పని చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల అధ్యక్షులు కేశవభట్ల లక్ష్మి మధు, కాకర్ల రామారావు, వెంకన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే



**ప్రజాపక్షం/చుంచుపల్లి :** మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని చుంచుపల్లి మండల ఎంపీడీఓ సుభాషిని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ వీక్‌ను పురస్కరించుకొని మంగళవారం ఎంపీడీఓ ఆఫీస్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయసులో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎన్నో మార్పులను ఎదుర్కొంటారని తల్లిదండ్రులు వారికి సరైన మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. పాఠశాల, గ్రామస్థాయి కార్యకలాపాల్లో పిల్లలను చురుకుగా పాల్గొనేలా చేయాలని, మనందరం కలిసి పనిచేస్తేనే పిల్లలకు సురక్షితమైన మరియు మంచి భవిష్యత్తు అందించగలమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ నీరజ, ఎ.ఎస్.యం. సయ్యద్ అహ్మదుల్లా, షీ టీమ్ ఎస్.ఐ. రమాదేవి, స్వయం సహాయక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై జీవితాలను చిత్తు చేసుకోవద్దు



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** మత్తుకు బానిసై యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దని డిఎస్పి ఆదినారాయణ సూచించారు. కొత్తగూడెం పట్టణ పరిధితో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో వివిధ సందర్భాల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువతతో పాటు వారి తల్లిదండ్రులకు 1వ టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి వల్ల జీవితాలు నాశనం అవుతాయని, యువత పట్టుదలతో చదువుకుని పైకి రావాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండే జీవితం అద్భుతంగా ఉంటుందని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సిఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, 1వ టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి పాల్గొన్నారు.

## బాలికలు విద్యలో ముందుకు సాగాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** బాలికలు విద్యలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకాంక్షించారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని మండల తహశిల్దార్ కార్యాలయంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పిల్లల భద్రత అవగాహన కార్యక్రమాన్ని రైతు సంఘం నాయకులు తాళ్లూరి పాపారావు,నిర్వహించారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ బాలికలు విద్యపై పూర్తి దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి రంగాల్లో నేపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా జీవితాన్ని తీర్చిదుద్దుకునేందుకు ఉపయోగించాలన్నారు. బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో బాల్య వివాహం బ్రతుకు ఆగం గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. సఖీ వన్‌స్టాప్ మొబైల్ అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. ఆ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పిల్లల భద్రతకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమశాఖ అధికారిణి స్వర్ణలత లెనీనా, తహశిల్దార్ వీరభద్రం, మండల స్థాయి అదికారులు, అంగన్వాడీ సిబ్బంది, వైద్యాధికారులు, కిశోర బాలికలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు : వెంగళరావు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన సెన్సెస్ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యం వీడాలని, నైబర్‌హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా డాక్టర్ నవీన్ నికోలస్, ప్రొఫసర్ కోదండరాం, ప్రొఫసర్ హరగోపాల్, ప్రొఫసర్ చింతకింది కాశీం, కె.శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. వెంటనే పీఆర్‌సీ ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో గోవిందరావు, రామారావు, నాగేశ్వరరావు, జయరాజ్,జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని రైతు వేదికలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ)సతీష్ పాల్గొన్నారు. శాస్త్రవేత్త పావని రైతులకు అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలు, సమతుల్య ఎరువుల వినియోగం, పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఏడీఏ సతీష్ మాట్లాడుతూ పంట అవశేషాలను తగలబెట్టడం పర్యావరణానికి హానికరమని, అలాంటి చర్యలనను నివారించాలని సూచించారు. వరిలో అధిక దిగుబడి ఇచ్చే రకాలపై మార్గనిర్దేశం చేశారు. మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మక్కువ చూపాలని సూచించారు. బీటీ 3 విత్తనాల వినియోగం పూర్తిగా నిషేధితమని, వాటి కొనుగోలు అమ్మకం, సాగు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరైన వర్షపాతం నమోదైన తరువాతే పత్తి విత్తనాలు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డివిజన్ టెక్నికల్ ఏవో అరుణ, సీడ్ సర్టిఫికేషన్ బోర్డు సభ్యుడు రేలా వెంకట్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, ప్రియాంకతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నీటీ ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు



**ప్రజాపక్షం/కారేపల్లి:** గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు పలు కీలక చర్యలు చేపడుతున్నట్లు మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ తెలిపారు. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి నిధులతో మసీదు సమీపంలో నూతన బోర్లు త్రవ్వించడంతో పాటు, గ్రామంలో పని చేయకుండా ఉన్న 12 పాత బోరింగ్‌లను మరమ్మత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. గోవిందు తండాకు సెంట్రల్ పైప్ లైన్ల వ్యవస్థ ద్వారా సమృద్ధిగా మంచినీరు అందించేలా పైపు లైన్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. అదే విధంగా మాదారం గ్రామంలో కొత్త పైపు లైన్ల నిర్మాణం చేపట్టడంతో పాటు, డ్రైనేజీల శుభ్రత పనులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పైపులైన్ మరమ్మత్తులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు బట్టు సంఘయ్య, బట్టు నరసయ్య, అజ్మీర రజిని, అజ్మీర వెంకటేశ్వర్లు, అజ్మీర బాలాజీ, పోతనబోయిన రవి, గోవిందు భారతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం నరేష్ మృతి బాధాకరం : ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/భద్రాచలం :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్‌టి సెల్ కో ఆర్డినేటర్ తెల్లం నరేష్ మృతి బాధాకరమని, ఇది పార్టీకి తీరని లోటని స్థానిక ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన నరేష్ చికిత్సలు పొందుతూ మృతి చెందారు. మంగళవారం నరేష్ మృతదేహాన్ని సందర్శించిన ఆయన పూల మాలలు వేసి నివాళ్లర్పించి కుటుంబానికి సంతాపం, సానుభూతి ప్రకతటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలానికి చెందిన నరేష్ విద్యార్థి దశ నుండే చురుకుగా రాజకీయాల్లో పాల్గొనేవారని, చురుకైన యువనాయకున్ని కోల్పోవడం బాధాకరం అన్నారు.

## బాల్య వివాహాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీడీపీఓ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ములకలపల్లి మండల స్థాయిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టీజేజ్ ప్రెగ్నెన్సీలు, ఎల్లోప్‌మెంట్ కేసులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా దమ్మపేట ప్రాజెక్టు సీడీపీఓ హేమ సత్య మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఎర్లీ ప్రెగ్నెన్సీల వల్ల బాలికలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కిశోర బాలికలు చదువుపై శ్రద్ధ పెట్టి, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరంగా ఉండాలని సూచించారు. సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలవాటు పడిన వారు డీ అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స పొందవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ వహిస్తూ వారికి సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రలేఖ, ఉప సర్పంచ్ లలితారావు, మండల స్పెషల్ ఆఫీసర్, ఎండీడీవో రామారావు, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఏసీడీపీఓ సీతారాములు, హాస్పిటల్ సూపర్వైజర్ శ్రీకృష్ణ, ఏపీఎం, ఎస్ఐ మధు ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సామ్రాజ్యం, నాగమణి, సుందరి, అంగన్వాడీ టీచర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధులు, సోషల్ వర్కర్ బాబు, ఓఆర్‌డబ్ల్యూ రాజు, సీఎచ్ఎల్ కౌన్సిలర్ బాలరాజు, వార్డు సభ్యులు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**-3,200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్‌మేళా**
**-80 కంపెనీలు భాగస్వామ్యం**
**-జాబ్‌మేళా నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగాజాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే నాలుగున నిర్వహించనున్న జాబ్‌మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి కలెక్టర్ దివాకర టి.ఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో మెగాజాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమన్నారు. జాబ్‌మేళా ద్వారా 3,200 ఖాళీలు భర్తీ చేయనున్నామని సుమారు మూడు రెట్లు అంటే 10వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వేసవి పరిస్థితి దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు. యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మెగాజాబ్ మేళాలో 80కు పైగా కంపెనీలు పాల్గొననున్నందున వేదిక ఎంపికకు ముందు పోలీస్ శాఖతో సమన్వయం చేయాలని ప్రతి జిల్లా అధికారి తమకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేదిక విశాలంగా ఉండి వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని ప్రజలు సులభంగా చేరుకునేవిధంగా ఉండాలన్నారు. తాగునీరు, ఈవెంట్ కో ఆర్డినేటర్లు, దిశా నిర్దేశిత బోర్డులు, సైన్‌బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాబ్‌మేళా వేదిక వద్ద హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాబ్‌లు వంటి ఐటి మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడ పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని , క్యూఆర్ కోడ్ ద్వారా కంపెనీల వివరాలు, ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. టాస్క్ ద్వారా 80కు పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని వారికి నగరంలో వసతి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. ఈ సమావేశంలో డిఐవిఎస్‌వో సునీల్‌రెడ్డి, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ డబ్ల్యూజె ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్‌రెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వేణుమాధవ్, ఈడిఎం దుర్గాప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం మహిళలు ఉద్యమించాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మహిళలు చైతన్యవంతంతో ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్‌లో జిల్లా మహిళా సమాఖ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు మహిళలకు ప్రత్యేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన పాలకులు వాటిని విస్మరించారన్నారు. మహిళల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను ఆపడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలన్నారు. మహిళా బిల్లు అమలులో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదన్నారు. మే 16న వైరాలో జరిగే రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




**విద్యార్థుల ఆశలతో విద్యా వ్యాపారం**
**1982 విద్యాహక్కు చట్ట నిబంధనలు బేఖాతర్**
**అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్ల ఏర్పాటు**
**షార్ట్ టర్మ్ కోర్సుల పేరిట అధిక వసూళ్లు**
**ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు**

**ప్రజాపక్షం/ఖమ్మం విద్యావిభాగం :** ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, పార్మసీ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించటం అత్యవసరం. తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని తల్లిదండ్రులు ఆశ పడుతుంటారు. అయితే ఈ ఆశలనే కొందరు ప్రైవేట్ కోచింగ్ నిర్వాహకులు వ్యాపారంగా మార్చుకుంటున్నారు. ఆకర్షణీయ ప్రకటనలతో విద్యార్థులను ఆకర్షిస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. కోచింగ్ సెంటర్లలో అవసరమైన వసతులు, సామర్థ్యం గల సిబ్బంది కూడా ఉండటం లేదు. అరకొర వసతులతో, సామర్థ్యం లేని సిబ్బందితో కోచింగ్ సెంటర్లు నడుపుతూ విద్యార్థులు నిరుద్యోగుల నుండి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. ఇంటర్ పరీక్షలు పూర్తయిన తరువాత ఎంసెట్ పరీక్షకు తక్కువ సమయం ఉండటంతో ఈ సమయాన్ని షార్ట్ టర్మ్ కోచింగ్ పేరిట క్యాష్ చేసుకుంటున్నారు. ప్రముఖ ఫ్యాకల్టీ తమ దగ్గర ఉందని, ర్యాంకులు ఖాయమని విద్యార్థులను, తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తున్నారు. జిల్లాలో అనేక కోచింగ్ సెంటర్ల కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా లేదా అన్నది తెలియక తల్లితండ్రులు అయోమయంలో పడుతున్నారు. ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను టార్గెట్ చేస్తు కోచింగ్ సెంటర్లు ప్రత్యేకంగా వల వేస్తున్నాయి.

**నిబంధనల మేరకు ఫీజు కేటాయించాలి...**

1982 విద్యా హక్కు చట్ట ప్రకారం అనుమతి లేకుండా కోచింగ్ సెంటర్లు నడపకూడదు. ప్రతి తరగతిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులకు చేర్చాలి. కానీ ఈ నిబంధనలను చాలా సెంటర్లు ఉల్లంఘిస్తున్నాయి. అయినా అధికారుల నుండి ఎలాంటి చర్యలు కన్పించడం లేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత కోచింగ్ అందిస్తున్నప్పటికి అందులో పరిమిత సీట్లు మాత్రమే ఉండటం వల్ల ఎక్కువ మంది ప్రవేట్ కోచింగ్ సెంటర్ల ను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి అనుమతులు లేని కోచింగ్ చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులను నియంత్రించాలని లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తుతో చేలగాటమాడుతున్న ఈ వ్యాపార దందా విస్తరించే ప్రమాదం ఉందని విద్యార్థి, యువజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# పెట్రోల్ కృత్రిమ కొరతపై నిఘా

**- పోలీసు కమిషనర్ సునీల్‌దత్**

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పెట్రోల్, డిజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృతిమ కొరతపై నిఘా ఉంచినట్లు పోలీసు కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ఈ విషయంలో వాహనదారులు, ప్రజలు ఆందోళన చెందనవసం లేదన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంక్‌లో ఇంధనం ఉన్నప్పటికి లేదని నిరాకరించినా లేదా అధిక ధరలకు విక్రయించినా వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పెట్రోల్, డిజిల్ కొరత లేదన్నారు. ఎవ్వరు భయపడాల్సిన పనిలేదన్నారు. అపోహలు నమ్మి పెట్రోల్, డిజిల్ ఎక్కువ మోతాదులో నిల్వచేసుకోవద్దని అవసరం మేరకే కొనుగోలు చేయాలన్నారు. ఇంధనం సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు.

# మిస్టరీ మర్డర్స్ కేసులో కీలక సాక్షి రమ్య మృతి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మంలో సంచలనం సృష్టించిన మిస్టరీ మర్డర్స్ కేసులో కీలక సాక్షిగా ఉన్న రాము భార్య రమ్య (28) కూడా సోమవారం రాత్రి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందడంతో పోలీసులకు ఈకేసు సవాలుగా మారింది. మామిళ్లగూడెంలో నివాసం ఉంటున్న విలేకరి కణతాల రాము, పెద్ద కూతురు దివ్యనైని ఇంట్లో అనుమానాస్పదంగా ఆదివారం రాత్రి మృతిచెందగా అపస్మారక స్థితిలో ఉన్న భార్య రమ్య, చిన్న కుమార్తె దీక్షితను పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించిన విషయం తెలిసిందే. భర్త మృతదేహంతో మూడురోజుల పాటు ఇంట్లోనే ఉన్న రమ్య చిన్న కుమార్తెను సైతం హత్య చేయడానికి ప్రయత్నించినట్లు సమాచారం. భర్త, పెద్ద కూతురుని రమ్య హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించిందని పోలీసులు అనుమానిస్తుండగా వారికి దొరకకుండా తనపై అనుమానం రాకుండా ఉండేందుకు రమ్య ఆదివారం కొంతమోతాదులో పురుగుల మందు తాగగా అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. కోలుకుంటే మర్డర్స్ మిస్టరీ వెనుక ఉన్న అసలు విషయం తెలుసుకోవచ్చని భావించిన పోలీసులకు సోమవారం ఉదయం కొంత కోలుకున్న రమ్యను ఏసిపి రమణమూర్తి, టూటౌన్ సిఐ బాలకృష్ణ ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఏదో దాస్తోందన్న విషయాన్ని వారు గుర్తించారు. పూర్తిగా కోలుకున్నక తమదైన శైలిలో విచారిచవచ్చనుకున్న పోలీసులకు ఆదివారం రాత్రి రమ్య ఆరోగ్యపరిస్థితి విషమించి మృతిచెందడంతో మర్డర్స్ మిస్టరీ మిస్టరీగానే మిగిలిపోయింది. తల్లిదండ్రులు, సోదరి చనిపోవడంతో చిన్న కూతురు దీక్షిత అనాధగా మిగిలింది. ఈ మరణాలపై రాము సోదరుడు ఉపేందర్ ఫిర్యాదుతో పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. రాము, దివ్యనైని శరీరాలపై బలమైన గాయాలు ఉండటంతో రమ్యకు ఎవరైనా సహకరించారా అనే కోణంలో విచారణ చేపడుతున్నారు. మరోవైపు నేలకొండపల్లి మండలం కొన్నాయిగూడెంలో కణతాల రాము, ఆయన పెద్ద కుమార్తె దివ్యనైని అంత్యక్రియలను బంధువులు నిర్వహించారు.

# రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మండి పడ్డారు. అశ్వాపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు అన్నదాతను కష్టాల్లో నెట్టేస్తున్న ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో దగా పాలన చేస్తోందని ఆరోపించారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్లకే పరిమితం చేసి, ఏసంగి ధాన్యానికి కూడా అందించకపోవడం రైతులను మోసం చేసినట్లేనని విమర్శించారు. తక్షణమే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఆందోళనలు చేపట్టి, అన్ని వ్యవస్థలను స్తంభింపజేసేలా ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో బిఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, మాజీ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపిపి కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు కందుల కృష్ణార్జునరావు, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల యువజన నాయకుడు గద్దల రామకృష్ణ, నాయకులు భూక్య చందూలాల్, చంచు రామ్మూర్తి, చిలక వెంకటరామయ్య, డాక్టర్ శివారావు బాబు, గాడిద మహేష్, కాలువ సంసోన్, గొర్రె ముచ్చు వెంకటరమణ, మంద హుస్సేన్, గుంపెన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియాన్ని సందర్శించిన బిఇడి విద్యార్థులు



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియాన్ని స్థానిక గిరిజన ఉపాధ్యాయ కళాశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ఫీల్డ్ ట్రైనింగ్‌లో భాగంగా ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి మ్యూజియంలో కలియతిరిగారు. అక్కడ పొందు పరిచిన గిరిజన జీవన విధానాన్ని తిలకించిన విద్యార్థులు మాట్లాడుతూ గిరిజన జీవన చిత్రం కళ్లకు కట్టినట్లుగా ఉందని తెలిపారు. పాతకాలపు పనిముట్లతో పాటు వ్యవసాయ పరికరాలు, వేటకు ఉపయోగించిన బరిసె, విల్లంబు, డాలు తదితరాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే తరాల వారికి గిరిజన సాంప్రదాయ వస్తువులు తెలిపేందుకు మ్యూజియంఏర్పాటు చేయడం ఎంతో బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులతోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.